**ANDHRA PRADESH ELECTRICITY REGULATORY COMMISSION**
Vidyut Niyantrana Bhavan, Adjacent to 220/132/33/11 KV AP Carbides SS, Dinnedevarapadu Road, Kurnool - 518 002, Andhra Pradesh.Phones: 08518 - 294823, 24, 25, 26

<u>పత్రికా ప్రకటన</u>

విద్యుత్ చట్టం, **2003** ప్రకారం రాష్ట్ర సలహా సంఘం **(SAC)** ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC) విద్యుత్ చట్టం, 2003 సెక్షన్ 87 ప్రకారం రాష్ట్ర సలహా సంఘం (SAC)ను ఏర్పాటు చేసింది. గత SAC పదవీకాలం ముగిసిన తర్వాత ఈ SAC ఏర్పాటు చేయబడింది. SAC సభ్యుల జాబితా 28.12.2024న ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించబడింది. ఈ SAC యొక్క పదవీకాలం 28.12.2024 నుండి మూడు సంవత్సరాలపాటు ఉంటుంది. గెజిట్ నోటిఫికేషన్ ప్రతిని మండలి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడింది.

SACలో వాణిజ్యం, పరిశ్రమ, వ్యవసాయం, వినియోగదారులు, ప్రభుత్వేతర సంస్థలు కార్మిక మరియు విద్యా, పరిశోధనా సంస్థల వంటి వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధులు ఉంటారు. SACలో విద్యుత్ చట్టం, 2003 సెక్షన్ 87(3) ప్రకారం ఎక్స్-ఆఫిషియో సభ్యులు కూడా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి అధ్యక్షులు SAC ఎక్స్-ఆఫిషియో అధ్యక్షులుగా మరియు మండలి సభ్యులు, వినియోగదారుల వ్యవహారాలను చూసే రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఎక్స్-ఆఫిషియో సభ్యులుగా వ్యవహరిస్తారు. విద్యుత్ రంగంలో విస్తృత స్థాయి భాగస్వామ్యం SAC యొక్క లక్ష్యం.

ప్రదేశం: కర్నూలు

తేదీ : 28. 12. 2024

మండలి కార్యదర్శి(ఐ/సి)